ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 61 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 13 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


## అహ్మదాబాద్‌లో
# ఘోర విమాన ప్రమాదం

**టేకాఫ్ అయిన కాసేపటికే కుప్పకూలిన ఎయిరిండియా విమానం**

**విమానంలో ఉన్న 241 మంది దుర్మరణం**

**మృతుల్లో మాజీ సీఎం విజయ్ రూపానీ**



**గాంధీనగర్, ప్రభాత ఉదయం**

మహా ఘోరం జరిగింది. గుజరాత్‌లో ఘోర విమానప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో దాదాపు 242మంది మృత్యువాత పడ్డారు. మృతుల్లో మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో గురువారం మధ్యాహ్నం ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. మేఘానిలో ఎయిర్‌ఇండియా విమానం కూలిపోయింది. సివిల్ ఆస్పత్రి సమీపంలో విమానం చెట్టును ఢీకొట్టిన అనంతరం జనావాసాలపై కూలింది. టేకాఫ్ అయిన వెంటనే విమానం కూలి పోయింది. 242 మంది ప్రయాణికులతో ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 అనే విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ కు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. విమానంలో ఉన్న 242 మృతి చెంది ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఎయిర్ ఇండియా కూడా ఎక్స్ వేదికగా ప్రమాదాన్ని ధ్రువీకరించింది. విమానంలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటన్, ఏడుగురు పోర్చుగీస్ జాతీయులతో పాటు ఒక కెనడా వాసి ఉన్నట్లు వెల్లడించింది. ఇందులో గుజరాత్ మాజీ సిఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారు. అంబులెన్స్‌లు, ఫైరింజిన్లు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి.క్షతగాత్రులను

..మిగతా 2లో



## మాటలకందని
# ఘోర విషాదం
**ముర్ము, మోదీ, రాహుల్ దిగ్భ్రాంతి**

**న్యూఢిల్లీ, ప్రభాత ఉదయం**

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారితోపాటు పలువురు ప్రపంచాధినేతలు కూడా స్పందించారు.

**మాటలు రావట్లేదు: ముర్ము**

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందినట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. "ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" అని ముర్ము హామీ ఇచ్చారు. అహ్మదాబాద్‌లో జరిగిన విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని మోదీ తెలిపారు. "ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" అంటూ ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.

# విమాన దుర్ఘటన మహా విషాదం

**ఘటనా స్థలిని పరిశీలించిన రామ్మోహన్, అమిత్ షా**

**దుర్ఘటనపై సమగ్ర దర్యాప్తు**

**కుట్ర కోణం ఉంటే ఎవ్వరినీ వదలం**

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



**అహ్మదాబాద్, ప్రభాత ఉదయం**

అహ్మదాబాద్ విమాన ప్రమాదం ఘటన మహావిషాదమని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. మృతుల్లో చిన్నారులు సైతం ఉన్నారన్నారు. ఈ విమాన ప్రమాద ఘటన తెలిసిన వెంటనే గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అహ్మదాబాద్ చేరుకున్నారు. అనంతరం విమాన ప్రమాద ఘునట చోటు- చేసుకున్న ప్రదేశానికి ఆయన చేరుకుని.. ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. విమాన ప్రమాద ఘటన తీరును

..మిగతా 2లో



## విమాన ప్రమాదంపై
# రేవంత్ చంద్రబాబు విచారం

**హైదరాబాద్, జూన్ 12 (ప్రభాత ఉదయం)**

అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల వారు విచారం వ్యక్తం చేశారు.

"అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద వార్త నన్ను తీవ్రంగా కలచివేసింది. ఈ ఘటన చాలా బాధాకరం" అని చంద్రబాబు వివరించారు. ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికులు, విమాన సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో పాటు, ఈ ఘటన వల్ల ప్రభావితమైన స్థానిక నివాసితుల గురించి తాను ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. బాధిత ప్రయాణికులు, సిబ్బంది, వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వారందరి కోసం తాము ప్రార్థనలు చేస్తున్నామని, ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.



## ఆదిలాబాద్‌లో
# పిడుగుల భీభత్సం
**ఎనిమిది మంది దుర్మరణం**

**ఆదిలాబాద్, జూన్ 12 (ప్రభాత ఉదయం)**

ఆదిలాబాద్ జిల్లాలో పిడుగుల వర్షం ఎనిమిది మందిని పొట్టన పెట్టుకుంది. మరో పది మందిని ఆస్పత్రి పాలు చేసింది. గురువారం మద్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పిడుగులు తోడవడంతో పిడుగు పాటుకు గురై ఎనిమిది మంది మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లాలోని గాదిగూడ మండలం పిప్రి గ్రామంలో చేనులో పత్తి విత్తనాలు విత్తుతుండగా వ్యవసాయ కూలీలపై పిడుగు పడటంతో నలుగురు కూలీలు అక్కడికక్కడే మృతి చెందారు. చేనులో ఉన్న మరో ఎనిమిది మందికి పిడుగుపాటు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఉట్నూర్, బేల మండలాల్లోను పిడుగుల వర్షం భీభత్సం సృష్టించింది. బేల మండలంలోనీ సాంగ్డి గ్రామంలో గెడం నందిని, సొన్ కాస్ గ్రామంలో కోవ సునీత అనే మహిళ కూలీలు పిడుగుపాటు గురై మృతి చెందారు. ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలంలోని పిప్పిరి గ్రామంలోనూ వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉన్న వ్యవసాయ కూలీలను పిడుగుల వర్షం బలి తీసుకుంది. పిప్పిరి గ్రామానికి చెందిన మంగం భీంబాయి, సిడం రాంబాయి, పెందూర్ మనోహర్, పెందుర్ సంజన అనే మహిళ వ్యవసాయ కూలీలు నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే ప్రమాదంలో మరో 8 మంది పిడుగు పాటుకు గురై తీవ్రంగా గాయపడ్డారు.

## శత్రుదేశ డ్రోన్లను కూల్చితే
# నెలకు రూ.2.2 లక్షలు
**వినూత్న కార్యక్రమానికి ఉక్రెయిన్ శ్రీకారం**

**న్యూఢిల్లీ, జూన్ 12 ప్రభాత ఉదయం**

ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడుతోంది. రకరకాల డ్రోన్లు, మిస్సైళ్లతో అటాక్ చేస్తోంది. ఈ నేపథ్యంలో రష్యా డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు ఉక్రెయిన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. శత్రు దేశం నుంచి వస్తున్న డ్రోన్లను కూల్చేందుకు సైన్యం ప్రమేయం లేకుండా కొంత నగదు ఇచ్చి వాలంటీర్లను ఉపయోగించుకోవాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ పథకాన్ని ప్రకటించింది. ఈ పథకం కింద శత్రుదేశ డ్రోన్లను గుర్తించి, నేలకూల్చే పౌరులకు నెలకు సుమారు రూ. 2.2 లక్షల వరకు జీతం అందించనున్నట్లు వెల్లడించింది.



# నూనె శ్రీధర్‌కు 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్, జూన్ 12 (ప్రభాత ఉదయం)**

నీటిపారుదల శాఖకు చెందిన కాళేశ్వరం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూనె శ్రీధర్ ను రిమాండ్‌కు తరలించారు. మొత్తం 13 ప్రాంతాల్లో సోదాలు చేసిన ఏసీబీఅధికారులు.. ఆదాయానికి మించిన ఆస్తులు కూడబెట్టిన కేసులో ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆయనను గురువారం తెల్లవారుజామున చంచల్‌గూడా జైలుకు తరలించారు. కాగా ఆయన బ్యాంకు లాకర్లను ఓపెన్ చేయడానికి ఏసీబీ అధికారులు కస్టడీకి కోరనున్నారు. రూ. వందల కోట్లు- అక్రమాస్తులు కూడబెట్టినట్లు- ఇప్పటికే ఏసీబీ గుర్తించింది. కాగా నీటిపారుదల శాఖకు చెందిన అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. చొప్పదండి డివిజన్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా పనిచేస్తున్న నూనె శ్రీధర్‌ను ఆదాయానికి మించి ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఆయన అక్రమాస్తుల విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.100 కోట్లకు పైనే ఉంటు-ందని సమాచారం.

## విద్య పైనే ప్రత్యేక దృష్టి పేద విద్యార్థులకు

# విద్యను అందించడమే నా ప్రధాన లక్ష్యం

ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే

పాఠశాలకు పార్యపుస్తకాలు దుస్తులు

ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న గొప్ప కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు



వరంగల్ జూన్ 12,( ప్రభాత ఉదయం బ్యూరో): విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని ఎవరైనా ఏదైనా సాధించాలనుకుంటే అది చదువుతోన మాత్రమే సాధ్యమవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలో బడులు పున ప్రారంభం సందర్భంగా హసన్పర్తి మండల పరిధిలోని జయగిరి ఎంపీపీ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు నోట్ పుస్తకాలను ఎమ్మెల్యే నాగరాజు అందజేశారు.. అనంతరం పాఠశాల మౌలిక సదుపాయాల కోసం ప్రహరీ గోడ మరుగుదొడ్ల ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించారు. అదేవిధంగా పాఠశాలకు ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేసిన ఉపాధ్యాయునికి సహకరించిన తల్లిదండ్రులను ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించి సర్వనాశనం చేసిందని కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు .పాఠశాల తరగతి గదులు తెరుచుకోకముందే పాఠశాలకు విద్యార్థులు చదువుకునే పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు విద్యార్థినీ విద్యార్థులకు దుస్తులను పాఠశాలకు చేర్చిందని , విద్యపై కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి పెట్టిన ప్రత్యేక దృష్టికి నిదర్శనమన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో పేద విద్యార్థులకు భవిష్యత్తు తరాలకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా అందరి సహాయ సహకారాలతో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మౌలిక వసతులు జరుగుతుందన్నారు. ఇక విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని అప్పులు చేసి ఇబ్బందులు పడకూడదని ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యను అందిస్తున్నారని , ప్రైవేటు పాఠశాలలో పది అక్షరాలు నేర్చుకున్న అంతే ప్రభుత్వ పాఠశాలలో రెండు అక్షరాలు నేర్చుకున్న దానితో సమానమని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నరు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తుందని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల వైపు పోవద్దని రానున్న కాలంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే పోటీతత్వం ఉంటుందని ప్రైవేటు బడులను ప్రైవేటు పాఠశాలల వైపు కన్నెత్తి చూడకుండా ప్రభుత్వ పాఠశాలల వైపు విద్యార్థులు రావాలని సూచించారు. మన వర్ధన్నపేట నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తల్లిదండ్రులు పిల్లలను చెడు మార్గంలో గంజాయి చెడు వచనాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉండాలని అలాగే వారి విద్యా విధానాన్ని గమనిస్తూ ఉపాధ్యాయులకు వివరణ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి అనేక పాఠశాలలో ప్రహరీ గోడ మరుగుదొడ్లు త్వరలోనే నా సిడిఎఫ్ నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి పాఠశాలను అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ ఎఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, పల్లె దయాకర్, రాజీవ్ గాంధీ, హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు దయాకర్, ఎంఈఓ రాజిరెడ్డి, ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్‌లో ఘోర విమాన ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

ఆస్పత్రికి తరలించారు. బిఎస్ఎఫ్ సిబ్బంది సిబ్బంది సహాయకచర్యల్లో పాల్గొన్నారు. పరిసరప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. 2కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుజరాత్ కు బయల్దేరారు. ప్రమాదంపై గుజరాత్ సిఎంకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఫోన్ చేసి ఆరా తీశారు. విమానంలో మాజీ సిఎం విజయ్ రూపానీ ఉన్నట్లు సమాచారం. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నుంచి గురువారం లండన్ బయల్దేరిన ఫ్లయిట్ నెంబర్ ఏఐ-171 విమానం కూలిపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో దానిలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. రన్‌వే నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదానికి గురైంది. మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో విమానం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ ప్రదేశం నుంచి దట్టమైన నల్లటిపొగ అన్ని వైపులకు వ్యాపించింది. ఫ్లైట్ రాడార్ 24 ప్రకారం విమానం 625 అడుగుల ఎత్తులో ఉండగా సిగ్నల్స్ కోల్పోయింది. ఈ క్రమంలో మధ్యాహ్నం1.39 సమయంలో పూర్తిగా కిందకు దిగిపోయి చెట్టును ఢీకొన్నట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదానికి గురైన విమానం వైడ్‌బాడీ బోయింగ్ 787 డ్రీమ్ లైనర్. దీనిలో 300 మంది ప్రయాణించవచ్చు. ఇది 11 ఏళ్లుగా సేవలు అందిస్తోంది. సుదూర ప్రయాణం కావడంతో విమానంలో ఇంధనం కూడా భారీగా ఉండటంతో.. ప్రమాద తీవ్రత మరింత పెరిగింది. విమాన కూలిన విషయం తెలియగానే ఫైర్ ఇంజిన్లు ఆ ప్రాంతానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టాయి. గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఆ విమానంలో ఉన్నట్లు ఏబీపీ పత్రిక పేర్కొంది. ఈ ప్రమాదం విషయం తెలియడంతో కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ఘటనా స్థలానికి బయల్దేరారు. కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్‌షా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌తో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితి తెలుసుకొన్నారు. ఈ ప్రమాదంపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. విమానానికి కెప్టెన్‌గా సుమిత్ సబర్వాల్, ఫస్ట్ ఆఫీసర్‌గా క్లైవ్ కుందర్ వ్యవహరించినట్లు- పేర్కొంది. సుమిత్‌కు ఎల్‌టీసీగా 8,200 గంటలు, కోపైలట్‌కు 1,100 గంటల అనుభవం ఉన్నట్లు వెల్లడించింది. ఏటీసీ నుంచి వచ్చిన సమాచారం మేరకు ఈ విమానం రన్‌వే 23 నుంచి గాల్లోకి ఎగిరినట్లు తెలిపింది.

## బాధితుడి దువ్వ గణేష్‌కి చికిత్స కోసం ఎల్‌ఓసిని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ జూన్ 12, (ప్రభాత ఉదయం బ్యూరో): గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ మడికొండ గ్రామానికి చెందిన దువ్వ గణేష్ కి చెవ్వు సమస్య చికిత్స కోసం ప్రభుత్వ ఈఎన్టి కోటి హాస్పిటల్ లో చేరడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వారికి చికిత్స కోసం 3,50,000 రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. హన్మకొండ సుబేదారిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధితుడి తల్లిదండ్రులు లలిత - శ్రీనివాస్ లకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ఎల్ఓసికాపీ అందజేశారు. ఈ సందర్భంగా దువ్వ గణేష్ కి చెవ్వు సమస్య చికిత్స కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే నాగరాజు కు కుటుంబ సభ్యులు, నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్, 64 డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, 46 డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, కంటెస్టెడ్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి , యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### రాజేంద్రనగర్, కాటేదాన్, హిమాయత్ సాగర్, కిస్మత్ పూర్, షాపూర్‌లలో ..

రాజేంద్రనగర్/బండ్లగూడ/శంషాబాద్, జోన్ 12(ప్రభాత ఉదయం) కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమత్తులు నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు. సెక్షన్ పరిధిలో గల దుర్గా నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5:30 వరకు దుర్గా నగర్, దుర్గా హిల్స్, టి ఎన్జీవోస్ కాలనీ, అయ్యప్ప స్వామి టెంపుల్, మైలార్దేవ్ పల్లి కల్లు కాంపౌండ్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

#### రాజేంద్రనగర్ లో...

రాజేంద్రనగర్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9:30 నుండి 12:30 వరకు ఉప్పరపల్లి, హైదర్గూడ విద్యుత్ ఫీడర్ల పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ, ఎర్రబోడ, చైతన్య విల్లాస్, ఉప్పరపల్లి, హైదర్గూడ, ఉప్పర్ పల్లి లోని ఆర్టిఏ ఆఫీస్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం ఐదున్నర వరకు చెట్ల కొమ్మలను తొలగించటానికి ఉప్పరపల్లి, ఆర్టిఏ ఆఫీస్, ఫ్రెండ్స్ కాలనీ, నాయుడు కాలనీ, 94 బస్ స్టాప్ పరిసర ప్రాంతాలు,

#### హిమాయత్ సాగర్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శుక్రవారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్



తెలిపారు. సెక్షన్ పరిధిలో భాగ్యనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం మూడున్నర వరకు నర్సారెడ్డి కాలనీ, పద్మశ్రీ హిల్స్, భాగ్యనగర్ కాలనీ, రాధానగర్, కేకే త్రీ, రాధా నగర్ ఫేస్ హ1, హీరా కాలనీ, ఇంద్రా రెడ్డి కాలనీ, సన్ సిటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం ఐదున్నర వరకు గంధం గూడ, హిమగిరి నగర్, వేస్ట్ అండ్ కాలనీ, శాంతినగర్, లక్ష్మీ నగర్, హైదర్ షాకోట్ గ్రామం ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

#### కిస్మత్ పూర్ లో...

కిస్మత్పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 5:30 వరకు బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన ఆరే మైసమ్మ ప్రధాన రహదారి, కాళికా నగర్, ఎన్ఎఫ్సీ కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శనగర్ రోడ్ నెంబర్ 1, 5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీ నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ, శిరిడి సాయిబాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్, భరత్ నగర్, డాన్ బెస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో శుక్రవారం ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు మేచల్ కాలనీ, వినాయక నగర్, డి డి కాలనీ, కాళీ మందిర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్నపల్లి ఎంక్లేవ్ ప్రాంతాలలో నిర్వహణ నిమిత్తం విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ మల్లేష్ రాజ్ తెలిపారు.

#### షాపూర్ సెక్షన్ లో...

షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోగల ఎర్రకుంట తాండ విద్యుత్ పీటర్ పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పిల్లోని గూడ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన జూకల్, ఎర్రకుంట తాండ, పిల్లోని గూడ లలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయా సెక్షన్ల అసిస్టెంట్ ఇంజనీర్లు కోరారు.



రాజేంద్రనగర్‌లో అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ బాటలో పాల్గొన్న చిన్నారులు

## రాజేంద్రనగర్‌లో అంగన్ వాడి బడిబాట

బుద్వేల్, జూన్ 12(ప్రభాత ఉదయం) :రాజేంద్రనగర్ అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉదయం అంగన్ వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ సం గీత, మాణిక్యమ్మ కాలనీ అంగన్వాడీ టీచర్ లక్ష్మీ ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. అంగన్వాడీ కేంద్రాలకు హాజరౌతున్న చిన్నారులకు ఎగ్ బిర్యాని వండి పెట్టారు. శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ కవిత, ముద్వేల్ సెక్టార్ సూపర్ వైజర్ ఉమ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాలకు పిల్లలు ఆకర్శించబడటానికి అనేక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. కార్యక్రమం లో హెల్పర్ అఫ్జల్ బేగం తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

వరంగల్ ఎంపీ కడియం కావ్య

విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను అందజేసిన ఎంపీ

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

వరంగల్ జూన్ 12 ,(ప్రభాత ఉదయం బ్యూరో): విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, విద్యార్థు లంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు. వరంగల్ నగరంలోని పోచంపల్లి, న్యూ శాయంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభ కార్యక్రమానికి ఎంపీ డా. కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే పాఠశాలను ప్రారంభమైన మొదటి రోజున విద్యార్థుల చేతికి యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు అందజేయడం జరిగిందన్నారు. గతంలో తాను కడియం ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నోట్ బుక్స్, యూనిఫామ్స్ అందజేసినట్లు తెలిపారు. నేడు ఎంపీగా మళ్ళీ పుస్తకాలు అందజేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఇటీవల వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని డీఈవోలతో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాల సమస్యల పట్ల సుదీర్ఘంగా చర్చించినట్లు ఎంపీ తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వం భావిస్తోందని, అందులో భాగంగా ప్రైవేటు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతులు, నాణ్యతతో కూడిన విద్యను అందిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, డీ ఈ ఓ వాసంతి,అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విమాన దుర్ఘటన మహా విషాదం

మొదటి పేజీ తరువాయి...

ఉన్నతాధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసమే తాను అహ్మదాబాద్ వచ్చినట్లు- తెలిపారు. ఈ విమాన ప్రమాద ఘటన దురదృష్టకరమని ఆయన అభివర్ణించారు. అన్ని విభాగాల సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో నిష్పాక్షికమైన సమగ్ర దర్యాప్తు చేస్తామని స్పష్టం చేశారు. విమాన ప్రమాదం ఎందుకు జరిగిందో దర్యాప్తు చేస్తామన్నారు. విమాన ప్రమాద బాధ్యులను ఉపేక్షించమని కేంద్రం మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ సందర్భంగా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అయితే మృతుల సంఖ్యలను కనుగోనవలసి ఉందిని ఉందన్నారు. ఈ విమాన ప్రమాదంలో మాజీ సీఎం విజయ్ రూపానీ కూడా ఉన్నారని తెలిసి చాలా బాధగా ఉందని తెలిపారు. ఈ విమానంలో ఇతర దేశాలకు చెందిన జాతీయులు సైతం ఉన్నారని చెప్పారు. ఈ విషాదకరమైన, భయంకరమైన సంఘటనతో తాను పూర్తిగా షాక్ అయ్యానన్నారు. తాను ఇప్పటికీ షాక్‌లోనే ఉన్నానని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ తనకు ఫోన్ చేసి సంఘటన స్థలంలో ఉండమని కోరారని వివరించారు. ఈ సమయంలో, నేను ప్రయాణీకులు, వారి కుటుంబాల గురించి మాత్రమే ఆలోచించగలనన్నారు. అనేక సంస్థలు సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నాయని గుర్తు చేశారు. బాధితులకు అన్ని రకాల సహాయం అందిస్తున్నామన్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతోంది. అన్ని కోణాల్లో లోతైన, నిష్పాక్షికమైన దర్యాప్తు చేస్తాం. అధికారులతో సమావేశం అనంతరం మరిన్ని వివరాలు అందిస్తాం. విమానంలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు. ఈ ప్రమాదానికి బాధ్యులను ఉపేక్షించం అన్నారు. మరోవైపు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అహ్మదాబాద్ చేరుకున్నారు. ఆయన సైతం సంఘటన స్థలానికి వచ్చారు. ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. సహాయక చర్యలపై ఆరా తీశారు.

# సన్న, చిన్న కారు రైతుల ప్రయోజనాల కోసం వ్యవసాయ విశ్వవిద్యాలయం కొత్త వ్యూహాలు అమలు చేయాలి





## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఏం కోదండరాం

రాజేంద్రనగర్, జూన్12(ప్రభాత ఉదయం) 212,22,23 వ్యవసాయ విశ్వవిద్యాలయం 61వ వ్యవస్థాపక దినోత్సవం ఈరోజు రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో జరిగింది. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఏం కోదండరాం వ్యవస్థాపక దినోత్సవ ప్రసంగం చేశారు. “అద్భుతమైన వారసత్వం – భవిష్యత్తు సవాళ్లు” అన్న అంశంపై ఆయన ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత దేశ ఆహార అవసరాలు తీర్చే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పడ్డాయని అందులో భాగంగానే హైదరాబాద్ లోనూ 1964లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటైందారు. ఆ విశ్వవిద్యాలయం రూపొందించిన ఎన్నో వంగడాలు దేశవ్యాప్తంగా ఆదరణ పొందాయన్నారు. దేశంలో అమలు చేసిన భూ సంస్కరణలు, హరిత విప్లవాలు సత్ఫలితాలు ఇచ్చినప్పటికీ కొన్ని అసమానతలకి కారణం అయ్యాయని కోదండరాం వివరించారు. తెలంగాణలోనూ రైతాంగం తీవ్ర దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొన్నదని చివరకు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పుడు ప్రత్యేక తెలంగాణ సహకారం అయిందని కాబట్టి సన్న, చిన్నకారు రైతాంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన విశ్వవిద్యాలయానికి సూచించారు. రైతులకి ఉత్పత్తి వ్యయం పెరిగిపోతుండడంతో పాటు తమ పంటలకి సరైన గిట్టుబాటు ధరలు లభించడం లేదన్నారు. దానితోపాటు వాతావరణ మార్పుల వల్ల రైతాంగం కొత్త సవాళ్లు ఎదుర్కొంటుందన్నారు. ఈ నేపథ్యంలో సన్న, చిన్నకారు రైతాంగానికి ప్రయోజనకరమైన నూతన వ్యూహాల్ని అనుసరించాలని, విశ్వవిద్యాలయం తమ పాత్రని పునర్ నిర్వచించుకోవాలని కోదండరాం సూచించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం సహా అన్ని విశ్వవిద్యాలయాలల్లోనూ పెద్ద ఎత్తున ఖాళీలు ఉన్నాయని ప్రస్తుత ప్రభుత్వం వాటిని భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటుందన్నారు. రైతులు సంఘటితంగా సహకార ధోరణితో పని చేయాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ మధ్య నిర్వహిస్తున్న ‘రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు’ కార్యక్రమాన్ని కోదండరాం అభినందించారు. భవిష్యత్తులోనూ ఇటువంటివి కొనసాగించాలని కోదండరాం సూచించారు. వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయం తీవ్రమైన మార్పులకి లోను కానుందని ప్రముఖ పాత్రికేయుడు పాశం యాదగిరి అన్నారు. నేడు నకిలీ విత్తనాలు, ఎరువులతో రైతులు కుదేలవుతున్నారని, భూసారం క్షీణిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం తెలంగాణ సాంప్రదాయ పంటలు, చిరుధాన్యాలపై పరిశోధనలు చేసి రైతాంగానికి ఉ పయోగపడాలని పాశం యాదగిరి సూచించారు. రైతు, వ్యవసాయం సుభిక్షంగా ఉండాలంటే వ్యవసాయ, ఉద్యాన, వెటర్నరీ విశ్వవిద్యాలయాలు సమన్వయంతో పనిచేయాలని మాజీ ఐఏఎస్ వి. నాగిరెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయం గత ఘన చరిత్రని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని నాగిరెడ్డి సూచించారు. తెలంగాణ పరిస్థితుల నేపథ్యంలో సమర్ధ నీటి యాజమాన్యం అత్యవసరం అని విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి డాక్టర్ ఎస్ రఘువర్ధన్ రెడ్డి అన్నారు. తాను ఉపకులపతిగా ఉ న్నప్పుడు అనేక దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు కుదుర్చుకొని పనిచేశామని.. వాటిని పునరుద్ధరించాలని ప్రస్తుత ఉపకులపతి జానయ్యకు సూచించారు. విశ్వవిద్యాలయం పరిధిలో మంచి ఏరువాక కేంద్రాలు, కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయని వాటి ద్వారా సమర్ధవంతమైన విస్తరణ సేవలు రైతాంగానికి అందించాలని రఘువర్ధన్ రెడ్డి సూచించారు. దేశంలో ఏర్పాటైన రెండవ వ్యవసాయ విశ్వవిద్యాలయ 61వ వ్యవస్థాపక దినోత్సవం తన హయాంలో నిర్వహించడం తనకు చాలా సంతోషాన్నిస్తుందని %ూజీూాఖ% ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్నారు. తాను ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వ్యవస్థల్ని పునర్ వ్యవస్థీకరిస్తూ కొత్త విభాగాల్ని ఏర్పాటు చేశానన్నారు. డిజిటల్ అగ్రికల్చర్ కోసం ప్రత్యేక విభాగం, సహజ వనరుల, పర్యావరణ విభాగం తదితరాలు ఏర్పాటు చేశామన్నారు. వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీతో కలిసి తొలిసారి డ్యూయల్ డిగ్రీ ప్రవేశపెట్టనున్నామని జానయ్య వివరించారు. మూడు విశ్వవిద్యాలయాలు కలిసి పనిచేస్తూ రైతాంగానికి అధునాతన టెక్నాలజీలు సేవల్ని అందించాలని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ డి. రాజి రెడ్డి, పి.వి నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఉపకులపతి జ్ఞాన ప్రకాష్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా 60 ఏళ్ల విశ్వవిద్యాలయం ప్రస్థానానికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అలాగే ఒక వీడియోని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, పూర్వ అధికారులు, బోధన, బోధనతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



అత్తాపూర్ పెట్రోల్ బంక్ వద్ద గాయపడ్డ వ్యక్తులు

# అత్తాపూర్ యూని గ్యాస్ బంక్‌లో ప్రమాదం

### క్షతగాత్రులను ఆసుపత్రికి తరలింపు
### కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధి హైదర్ గూడ లోని సమృద్ధి ఎస్సార్ యూనిగ్యాస్ బంక్‌లో గురువారం సాయంత్రం అగ్నిప్రమాదం జరిగింది. లీకైన ఎయిర్ పైపు కు వెల్డింగ్ చేస్తుండగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ సందర్భంగా మాధవ్ , గోపి అనే ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని చికిత్స నిమిత్తము ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# రాజేంద్రనగర్ సర్కిల్‌లో బడి బాట కార్యక్రమం

### విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ లను అందజేసిన ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్, ఎంఈఓ శంకర్ రాథోడ్‌లు



శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం లు అందచేస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్



శివరాంపల్లి మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫాం అందచేస్తున్న ఎం ఈ ఓ శంకర్ రాథోడ్



అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుస్తకాల పంపిణీ

బుద్వేల్, జూన్ 12(ప్రభాత ఉదయం) : ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ అన్నారు. గురువారం శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ ఇస్తున్నాయన్నారు. రాబోయే రోజులలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న చిన్నారులు మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి, గుడి మల్కాపూర్ పూల మార్కెట్ డైరెక్టర్ బండారి శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుగుచెరువు మహేశ్ కుమార్, రగడంపల్లి శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

**ప్రాథమిక పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేసిన మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ :**

బడిబాట కార్యక్రమంలో బాగంగా శివరాంపల్లి మండల పరిషత్ పాఠశాల లో విద్యార్థులకు గురువారం ఎంఈఓ శంకర్ రాథోడ్ పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు బుక్స్, రెండు జతల యూనిఫామ్లు అందజేస్తుందన్నారు. మద్యాహ్న భోజన పథకం అందిసు బిన్నదన్నారు. వీటన్నింటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శాలిని, తల్లిదండ్రులు, ఉ పాధ్యాయులు పాల్గొన్నారు.

**అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో...**

అత్తాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పాఠ్య, నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతి రోజు క్రమం తప్పకుండ పాఠశాలకు పంపించాలన్నారు. అప్పుడే వారు మంచి స్థానాలకు ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వరూపరాణి, శ్రీనివాస సాగర్, సాయి ప్రసాద్ రావు, రజియాబేగం, సుజాత, రంగారెడ్డి. సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేటు పాఠశాలల బస్సులను తనిఖీ చేస్తున్న రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ అధికారులు

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో స్కూల్ బస్సుల తనిఖీలు

బుద్వేల్, జూన్ 12(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లోని ఆరాంఘర్ చౌరస్తా, కాటేదాన్, పీడీపీ చౌరస్తా తదితర ప్రాంతాలలో గురువారం రంగారెడ్డి జిల్లా రవాణ శాఖ అధికారులు ప్రైవేటు స్కూల్ బస్సు లను తనిఖీ చేశారు. పాఠశాలలు పునఃప్రారంభం కావడంతో విద్యార్థులను తరలించే స్కూల్ బస్సులపై అధికారులు ఫోకస్ పెట్టారు. ప్రతి వాహనాన్ని కుణ్ణం గా పరిశీలిస్తున్నారు. స్కూల్ బస్సుకు ఆర్సీ ఉండా, పర్మిట్. డ్రైవర్ కు డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ ను తనిఖీ చేస్తున్నారు. హ్యాండ్ బ్రేక్, ఫైర్ ఎక్స్టింగ్యూషర్, మెడికల్ కిట్ లు “ ఉన్నాయా లేవా అని తనిఖీలు చేస్తున్నారు. 60 సంవత్సరాల వయస్సు పై బడిన డ్రైవర్లను పెట్టుకుంటే అధికారులు వారి యజమానులను పిలిచి వార్నింగ్ ఇస్తున్నారు.



పీసీసీ ప్రధాన కార్యదర్శి గా నియమితులైన కాటేదాన్ కు చెందిన సానెం శ్రీనివాస్ గౌడ్ గురువారం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. టీ పీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ ను గురువారం మర్యాద పూర్వకంగా కలసి తనను పీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించునందుకు ధన్యవాదాలు తెలిపిన కాటేదాన్ కు చెం దిన సానెం శ్రీనివాస్ గౌడ్

\- బుద్వేల్, ప్రభాత ఉదయం





ఉప్పర్ పల్లి శ్మశాన వాటికలో.. మౌళిక సదుపాయాల కల్పన కోసం శంకుస్థాపన చేస్తున్న బొక్క ప్రభాకర్ రెడ్డి, పలుగు చెరువు మహేష్ లు

# స్మశాన వాటికలో మౌళిక సదుపాయాల కల్పనకు శంకుస్థాపన

బుద్వేల్, జూన్ 12(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పరపల్లి స్మశాన వాటికలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టడానికి రూ. 40 లక్షలు మంజూరు అయ్యాయని రాజేం ద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు పలుగుచెరువు మహేశ్ లు అన్నారు. గురువారం స్మశానవాటికలో చేపట్టనున్న మౌళిక సదుపాయాల పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుముల జాన్పాల్, సన్న జగన్, పలుగుచెరువు శ్రీనివాస్, పెంజర్ల సీతారం. ఆదిరాల సంజీవ, పలుగుచెరువు మహేందర్, భారత్ రెడ్డి, సిరాజ్, విశాల్ వడ్లకొండ మహేశ్. సురేశ్. రాజ్ కుమార్ , ఆదిరాల జగన్, ఇటుకాల రాజు తదితరులు పాల్గొన్నారు.





తమతో కలసి చదువుకున్న ఎం శ్రీనివాస్ యాదవ్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గా, రాజేంద్రనగర్ తాలూకా ఉద్యోగ సంఘాల జేపసీ చైర్మన్ గా, భవానీ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గా నియమితులు అయిన సందర్భంగా ఆయనను సన్మానించిన స్నేహితులు



ఎస్పీ శ్రీనివాసరావుకు పూల మొక్కను అందజేస్తున్న ఎస్సై శేఖర్

## ఉండవెల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా ఆర్ శేఖర్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన ఎస్సై శేఖర్

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 1 2(ప్రభాత ఉదయం) ఉండవెల్లి నూతన ఎస్సైగా ఆర్.శేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎస్బీలో పనిచేస్తున్న ఆర్. శేఖర్ ఉండవెల్లి ఎస్సైగా నియమితులు కావటంతో బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎస్సైగా పని చేసిన మహేష్ వంగూరు పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించిన ఎస్సై ఆర్.శేఖర్ మాట్లాడుతూ...మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా గట్టి చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఎస్ఐకి పోలీస్ స్టేషన్ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావును ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు.




## చదువుతోనే సమాజంలో గౌరవం

ప్రభుత్వ పాఠశాలల్లోనే క్వాలిఫైడ్ టీచర్లు, నాణ్యమైన విద్య

తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

కలెక్టర్ చేతుల మీదుగా ఎర్రకుంట తండా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభం

టెక్స్ట్ బుక్స్, నోట్ బుక్స్, పంపిణీ చేసిన కలెక్టర్

విద్యార్థుల నమోదు పైన ప్రత్యేక దృష్టి

విద్యారంగంలో జిల్లా ముందంజ.. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ, జూన్ 12(ప్రభాత ఉదయం): రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈ విద్యా సంవత్సరం లో జనగామ మండలం ఎర్రకుంట తండా మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలను గురువారం కలెక్టర్ పునః ప్రారంభించారు. అనంతరం పిల్లలతో, తల్లిదండ్రులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించి విద్య ప్రాధాన్యత ను, పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి వారికి తెలియజేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పాఠశాలల్లో వసతులు, పౌష్టికాహారం, మెరుగైన విద్య ను అందిస్తుందన్నారు. జిల్లాలో 0 శాతం నమోదు ఉన్న 75 స్కూల్ లకు సంబందించి బడి బాట లో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులను అవగాహన పరిచి.. చైతన్యం తీసుకవస్తు ఆయా పాఠశాలల పునః ప్రారంభానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ పాఠశాలకి 28 మంది విద్యార్థులను వచ్చేలా కృషి చేసిన రేష్మ టీచర్ ను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. విద్యార్థుల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మీదనే ఆధారపడి ఉందన్నారు. చదువుతోనే సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని..విద్యార్థులు బాగా చదివి మంచి స్థానంలో నిలబడాలన్నారు. ప్రభుత్వం ప్రతీ విద్యా సంవత్సరంలో.. ప్రతి విద్యార్థి పై లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేసి యూనిఫార్మ్, పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ అందిస్తుందన్నారు. తమ పిల్లలు ప్రతిరోజు తప్పనిసరిగా పాఠశాలకు వచ్చేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు ప్రి ప్రైమరి విద్య కి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని.తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ పాఠశాలలో చేర్పించాలన్నారు. గత పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా కి మూడవ స్థానం లభించిందని,ఇలాగే మన జిల్లా విద్యా రంగం లో ముందంజలో ఉండాలన్నారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్,నోట్ బుక్స్ అందించారు. కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓ లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ లు కూడా వారి వారి పరిధిలో గల పాఠశాల లను గురువారం సందర్శించారు . ఈ కార్యక్రమం లో డి ఈ ఓ భోజయ్య, డి.డబ్ల్యూ.ఓ. ఫ్లోరెన్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# రైతులందరూ సుభిక్షంగా ఉండాలి



బండలాగు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి



పోటీల్లో పాల్గొన్న సంఘం ప్రతినిధులు

### గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి
### రాయచూర్ లో ముంగారు సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన గద్వాల ఎమ్మెల్యే

గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 1 2 (ప్రభాత ఉదయం) ఏరువాక పండుగ సందర్భంగా కర్ణాటక రాష్ట్రం రాయచూరు పట్టణ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముంగారు సాంస్కృతిక 25వ వార్షికోత్సవ ఉత్సవాలు అంగరంగా వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ముంగారు సాంస్కృతిక ఉత్సవాలకు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాయచూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ఎద్దుల బండలాగుడు పోటీల సందర్భంగా ఎద్దులకు గద్వాల ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే మాట్లాడుతూ ..... ఎన్నో సంవత్సరాల నుంచి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏరువాక పండుగ సంబురాలు అంబరాన్ని అంటేలా నిర్వహించి రైతులకు ఆత్మసైర్థ్యాన్ని నింపుతుండటం అభినందనీయమన్నారు. సరిహద్దు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలలో రైతులు ఆనందంగా, సంతోషంగా ఉంటేనే అభివృద్ధిలో ముందుకు దూసుకపోతమన్నారు. ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం కట్టుబడి అనేక సంక్షేమ కార్యక్రమాలు పథకాలు తీసుకరావాలని కోరారు. వర్షాలు పుష్కలంగా పడి పంటలు సుభిక్షంగా పండాలని, రైతులు సంతోషంగా ఉండాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.మున్నూరు కాపు సమాజ అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తాననీ తెలియజేశారు. అనంతరం మున్నూరు కాపు సంఘం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి వడ్డించారు. ఈ కార్యక్రమంలో రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపిరెడ్డి, మున్నూరు కాపు సంఘం నాయకులు బెల్లం నర్సిరెడ్డి, గద్వాల మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షులు జి.వేణుగోపాల్, రాయచూర్ మున్సిపల్ కౌన్సిలర్ తిమ్మారెడ్డి గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ కౌన్సిలర్ మురళి , నాయకులు ఉరుకుందు, చంద్రశేఖర్ , యుగంధర్ గౌడ్ , రాయచూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి







వనస్థలిపురం, జూన్ 12(ప్రభాత ఉదయం) నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం సాహెబ్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యా సంవత్సరం పున ప్రారంభమైన సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు యూనిఫాం టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ వి దినేష్ పాఠశాల అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణారెడ్డి , సాహెబ్ నగర్ నాయకులు ముద్ద గోని సుమన్ గౌడ్ , పాఠశాల ఉపాధ్యాయులు ఏ ఏ పి సి చైర్మన్ మమత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎస్ ఎస్ సి ఫలితాల్లో 529 మార్కులు సాధించిన మాస్టర్ రేవంత్ కు , 527 మార్కులు సాధించిన యు. సాయికిరణ్ విద్యార్థులను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సన్మానించి వారికి సాహెబ్ నగర్ వాసి సుధాకర్ ,మైథిలి దంపతులు 30 వేల రూపాయల విలువగల టాబ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సుధాకర్ ,మైథిలి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . ఈ సందర్భంగాఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... సాహెబ్ నగర్ పాఠశాల తన నియోజకవర్గ నిధులతో 85 లక్షల రూపాయలు, అంగన్వాడి భవనం, టాయిలెట్స్ నిర్మాణం,అదనపు తరగతి గదులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ పాఠశాలను మంచిగా తీర్చిదిద్దడంలో నా వంతు సహాయము చేస్తానని ఇంత చక్కగా ఈ పాఠశాల ఆవరణ నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. భవిష్యత్తులో కూడా ఈ పాఠశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఈ పాఠశాల అభివృద్ధిని చేసిన స్వర్గీయ ముద్ద గోని బాబయ్య గౌడ్ సేవలను కొనియాడారు.




పోస్టర్ ను విడుదల చేస్తున్న సీత దయాకర్ రెడ్డి, జి నిరంజన్

# బాల కార్మిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### తెలంగాణ బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీత దయాకర్ రెడ్డి



చార్మినార్, జూన్ 12(ప్రభాత ఉదయం) బాల కార్మిక నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట సీత దయాకర్ రెడ్డి అన్నారు. చార్మినార్ వద్ద ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక నిర్మూలన దినోత్సవం కార్యక్రమం ఆశ్రిత ఉమెన్ దెవలప్ మెంట్,చైల్డ్ వెల్ఫేర్. ఎస్.సి.పి.సి.ఆర్ ల సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. తెలంగాణ బాలల హక్కుల రక్షణ కమిషన్ చైర్ పర్సన్ కొత్తకోట. సీతా దయాకర్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర బి.సి.కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ లు కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలలకు పౌష్టికాహారం అందించి మంచి భవిష్యత్తును ఇచ్చే విధంగా తల్లిదండ్రులు పెంచాల్సిన అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో టీ.జి.ఎస్.పి.సి.ఆర్. సభ్యులు కంచర్ల వందన గౌడ్,మర్రిపల్లి చందన, బి.అపర్ణ, గోగుల సరిత,ప్రేమలత అగర్వాల్,వచన్ కుమార్,డీసీపీ ఉమెన్స్ వింగ్ లావణ్య, ఆశ్రిత డైరెక్టర్ నాగరాజు,కార్యక్రమం మేనేజర్ వి.పర్వతాలు,కాంగ్రెస్ నాయకులు పులిపాటి రాజేష్ కుమార్. కె.వెంకటేష్,రవిరాజ్.లు పాల్గొన్నారు.



## గుజరాత్ విమాన ప్రమాద ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

వరంగల్ జూన్ 12, ( ప్రభాత ఉదయం బ్యూరో): అహ్మదాబాద్ లో బోయింగ్ విమాన ప్రమాద దుర్ఘటన పట్ల వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విమానం ఒక మెడికల్ కళాశాల మెస్ పై కూలడంతో కొత్త తరానికి వైద్య సేవలు అందించాల్సిన 50 కి పైగా వైద్యులు మృతి చెందడం హృదయ విదారకమని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. విమానంలో మృతి చెందిన 242 మంది ప్రయాణికులకు, సిబ్బందికి, ఘటనలో మృత్యువాత పడ్డ డాక్టర్లకు ఎంపీ సంతాపం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య కుటుంబ మంత్రిత్వ శాఖ ఉప సంఘం సభ్యురాలు ఎంపీ డాక్టర్ కడియం కావ్య డాక్టర్ల మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన డాక్టర్ల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608